
సాక్షి
గుంటూరు
ఆదివారం । 14 । మే । 2023



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 521.70 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి విడుదలవుతున్న నీటిని నిలిపివేశారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1,500, గరిష్ట ధర రూ.3,000, మోడల్ ధర రూ.2,000 వరకు పలికింది.



ప్రతిధ్వనించిన వేదనాదం

విజయవాడ కల్చరల్: విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహిస్తున్న అష్టోత్తర శత (108) కుండాత్మక చండీ, రుద్ర, రాజ శ్యామల సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ యజ్ఞం శనివారం వైభవంగా కొనసాగింది.

న్యూస్‌రీల్

నేడు దేశీయ ఆవుల అభివృద్ధి కేంద్రం ప్రారంభం



అమరావతి: మండల పరిధిలోని అత్తలూరు–పాలెం సేంద్రియ వ్యవసాయ రైతు సమాఖ్య వారిచే నిర్మించబడిన దేశీయ ఆవుల అభివృద్ధి కేంద్రంను ఆదివారం ప్రారంభిస్తున్నట్లు అత్తలూరు–పాలెం సేంద్రియ వ్యవసాయ రైతు సమాఖ్య చైర్మన్ నూతలపాటి సురేంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డు మాజీ చైర్మన్ డాక్టర్ చింతల గోవిందరాజులు, తెలంగాణ నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల, ఇతర అధికారులు పాల్గొంటారని తెలిపారు.

రేడియల్ గేట్ ఆమ్స్ బిగింపు



అచ్చంపేట: వరదలకు కొట్టుకుపోయిన పులిచింతల 16వ నెంబరు గేటు పునర్నిర్మాణంలో భాగంగా రేడియల్ గేట్‌ను అమర్చేందుకు హెవీలోడెడ్ క్రేన్స్ సహాయంతో కాంక్రీట్స్‌పై రెండువైపులా ఆమ్స్‌ని కూర్చోబెట్టే పనిని ఇంజినీర్లు విజయవంతంగా శనివారం పూర్తి చేశారు. ఇంకా 300 టన్నుల బరువు కలిగిన రేడియల్ గేటును ఆమ్స్‌పై ఎక్కించి, ప్రాజెక్టుకు బిగించాల్సి ఉంది. రేడియల్ గేటు బిగించగానే గతంలో 16నెంబరు కానాను మూసేసేందుకు వినియోగించిన స్టాప్‌లాగ్ ఎలిమెంట్స్‌ను తీసేస్తారు. అప్పుడే గేటును పైకెత్తేందుకు, కిందకు దించేందుకు అవకాశం ఉంటుందని ఇంజినీర్లు చెబుతున్నారు.

నేడు కేఎల్‌యూకు హైకోర్టు సీజే రాక

తాడేపల్లిరూరల్: గుంటూరు జిల్లా తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్‌మిశ్రా ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వర్సిటీ న్యాయ కళాశాల విభాగాధిపతి విజయసుధ శనివారం తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో ఈనెల 14 నుంచి 16వరకు మూడు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, 14వ తేదీ ఆదివారం నాటి కార్యక్రమాన్ని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ప్రారంభిస్తారని వివరించారు.

ఆర్‌బీకేలకు వైఎస్సార్ రైతు భరోసా జాబితాలు

కొరిటెపాడు(గుంటూరు): వరుసగా ఐదో ఏడాదికి వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం విడుదలకు సంబంధించి రైతు భరోసా కేంద్రాల వారీగా అర్హుల జాబితా సోషల్ ఆడిట్‌కు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ఇప్పటికే అర్హులు, అనర్హుల జాబితాలు ఆర్‌బీకేలకు చేరాయి. వీటిని ఆర్‌బీకే ఇన్‌చార్జ్‌లు డౌన్‌లోడ్ చేసి రైతుల పరిశీలనకు పెట్టి అభ్యంతరాలు తీసుకోవడం, వాటిని పరిశీలించి అప్‌లోడ్ చేసేందుకు ప్రభుత్వం షెడ్యూలు విడుదల చేసింది. ఈ నెల 12వ తేదీ నుంచి జాబితాలను ఆర్‌బీకేల్లో ప్రదర్శిస్తున్నారు. 15 నుంచి 18వ తేదీ వరకు కొత్త రైతుల రిజిస్ట్రేషన్ వివరాలు, అభ్యంతరాలను వీఏఏలు వైఎస్సార్ రైతుభరోసా పోర్టల్‌లోకి అప్‌లోడ్ చేస్తారు. ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు వీటిని మండల ఏఓలు పోర్టల్‌లో ఆమోదించడం లేదా తిరస్కరించడం జరుగుతుంది. ఈ నెల 25 నుంచి 31వ తేదీ లోపు ఏ రోజైన వైఎస్సార్ రైతుభరోసాతో పాటు, 2022 ఖరీఫ్ పంటల బీమా పరిహారం, అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారు.

వైభోగం..గృహయోగం

పేదల పండుగకు పరుగులు

పట్టాలు సిద్ధం

- 38 వేలకుపైగా పట్టాలపై సంతకాలు చేసిన మంగళగిరి తహసీల్దార్
- లేఅవుట్లలో ఆగమేఘాలపై పనులు
- సిబ్బందికి అక్కడే షామియానాలు, భోజన సౌకర్యాలు
- వడదెబ్బ తగలకుండా వైద్య శిబిరాలు
- నిత్యం పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీలు తలశిల, లేళ్ల



గుంటూరు జిల్లా నిడమర్రులో సిద్ధమవుతున్న లేఅవుట్



37 వేలకుపైగా జగనన్న పట్టాలపై సంతకాలు చేస్తున్న మంగళగిరి తహసీల్దార్ రామ్‌ప్రసాద్



కృష్ణాయపాలెంలో లేఅవుట్ హద్దులకు రాళ్ల కొలతలు చూస్తున్న డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్



నిడమర్రు జగనన్న లేఅవుట్‌లో కొలతలు వేస్తున్న సర్వే అధికారులు

సాక్షి ప్రతినిధి, గుంటూరు : పేదల పండుగకు సర్వం సిద్ధమవుతోంది. పేదలకు ఇచ్చే పట్టాలు సిద్ధమయ్యాయి. మంగళగిరి తహసీల్దార్ రామ్‌ప్రసాద్ ఒక్కరే 37,848 మందికి పట్టాలు ఇచ్చేందుకు వాటిపై సంతకాలు చేశారు. ఒరిజినల్ కాపీ, కార్యాలయ కాపీలపై కలిసి 75 వేలకు పైగా ఈ వారం రోజుల్లో సంతకాలు పెట్టి వాటిని ఆగమేఘాలపై సిద్ధం చేశారు. ఒక్కోరోజు రోజుకు 12 నుంచి 14 గంటల పాటు సంతకాలు చేయడానికే సమయం కేటాయించారు. భవిష్యత్‌లో గాని ఇంతకు ముందు గాని ఒకే అధికారికి ఇన్ని వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చే అవకాశం దక్కలేదని, ఇది తన పూర్వజన్మ సుకృతమని మంగళగిరి తహసీల్దార్ 'సాక్షి' వద్ద తన ఆనందం వ్యక్తం చేశారు. తాడేపల్లి అర్బన్‌లో 6,542 మందికి, తాడేపల్లి రూరల్‌లో 2005 మందికి, పెదకాకాని లబ్ధిదారులు 1,869 మందికి, మంగళగిరి అర్బన్‌లో 4,602 మందికి, మంగళగిరి రూరల్‌లో 3,418 మందికి, తుళ్లూరు వారికి 1,343, విజయవాడ పశ్చిమలో 6,121 మందికి, విజయవాడ సెంట్రల్‌లో 8,343 మందికి, విజయవాడ తూర్పులో 3,605 మందికి పట్టాలు మంగళగిరి తహసీల్దార్ కార్యాలయంలో సిద్ధం చేశారు.

శరవేగంగా లేఅవుట్లలో పనులు..

మరో వైపు లేఅవుట్లలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హైకోర్టు తీర్పు వచ్చిన తర్వాత పనులు వేగం పుంజుకున్నాయి. ప్రతి లేఅవుట్‌లోనే జంగిల్ క్లియరెన్స్‌తో పాటు నేలను చదును చేయడం. సర్వే రాళ్లు పాతే ప్రక్రియ జరుగుతోంది.ఎండలు 44 డిగ్రీలకు చేరుకోవడంతో ప్రతి లేఅవుట్‌లో సిబ్బంది ఉండటానికి షామియానాలు వేయడంతో పాటు వారికి అక్కడే భోజన ఏర్పాట్లు చేశారు. ప్రతి లేఅవుట్ వద్ద వడదెబ్బ తగలకుండా ఉండేందుకు వైద్య శిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు. ప్రతి లేఅవుట్ వద్ద డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షిస్తుండగా, అతి పెద్ద లే అవుట్‌గా ఉన్న నిడమర్రు వద్ద అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మ స్వయంగా ఉండి పనులు పర్యవేక్షిస్తున్నారు.

పనుల పురోగతిపై సమీక్ష ...

ప్రతిరోజూ జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి ప్రతి లేఅవుట్‌ను సందర్శించి పనుల పురోగతిని సమీక్షిస్తున్నారు. సమస్యలు ఉంటే అక్కడికక్కడే నిర్ణయం తీసుకుంటున్నారు. మరో వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ ఉండటంతో అక్కడ జరుగుతున్న పనుల తీరును, ముఖ్యమంత్రి సభ ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి శనివారం పరిశీలించారు.

మా సొంత ఇంటి కల నెరవేరనుంది



జగనన్న ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి మాకు ఇళ్ల పట్టాలు వస్తాయని ఎదురు చూశాం. మా ప్రాంతం వారికి కేటాయించిన స్థలంపై కొంతమంది కోర్టును ఆశ్రయించడంతో మాకు పట్టాలు ఇవ్వలేదని అధికారులు చెబుతున్నారు. శుక్రవారం కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తారని సచివాలయం సిబ్బంది తెలియజేశారు. మాకు కూడా సొంత ఇంటి కల నెరవేరుతుంది.

- ఎస్‌కే కరీమున్నీసా, డ్రైవర్ కాలనీ

రాజకీయ చిక్కు ముడులు వీడాయి



పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో కొంతమంది రాజకీయ నాయకులు కోర్టును ఆశ్రయించి మాకు ఇళ్ల పట్టాలు రాకుండా అడ్డుకున్నారు. ఎట్టకేలకు న్యాయ స్థానంలో రాజకీయ చిక్కుముడులకు స్వస్తి పలికి పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించండంటూ తీర్పు వెలువడింది. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది పేదవాళ్లు అద్దె ఇళ్లల్లోనే నివాసముంటున్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలం రావడం చాలా ఆనందంగా ఉంది.

- నారాయణరెడ్డి, పోలకంపాడు

కోర్టు తీర్పుతో న్యాయం జరిగింది



రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న అందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించారు. మంగళగిరి తాడేపల్లి ప్రాంతంలో ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు. ఇప్పటి వరకు ప్రతిపక్షాల వారు ఇళ్లపట్టాలు ఇవ్వరంటూ ప్రచారం చేశారు. హైకోర్టులో పేదలకు అనుకూలంగా తీర్పు రావడంతో మాకు కూడా ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నారంటూ వలంటీర్లు చెప్పారు. పేదలకు కోర్టులో న్యాయం జరిగినందుకు చాలా సంతోషంగా ఉంది.

- ఎస్‌కే నగీనా, నులకపేట

అమ్మకు అభివందనం

ఆధునిక వైద్యంతో 'మాతృత్వం' సులభతరం

- ప్రభుత్వ చర్యలతో తగ్గిన మాతృ మరణాలు
- నేడు మదర్స్ డే

గుంటూరు మెడికల్: ఆధునిక జీవన శైలికి అలవాటు పడడంతో పలు జంటలు సకాలంలో సంతానం కలుగక అనేక ఇబ్బందులు పడుతున్నాయి. ప్రతి ఏడాది సంతానం కోసం ఎదురు చూసేవారి సంఖ్య పెరిగిపోతూనే ఉంది. అమ్మ అనే పిలుపు కోసం మహిళలు ఎంతగానో ఎదురు చూస్తుంటారు. అలాంటి వారికి నేడు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రతి ఏడాది మే నెల రెండవ ఆదివారంను మదర్స్ డేగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక కథనం

జిల్లాలో బాధితులు..

గుంటూరు జిల్లాలో 190 మంది గైనకాలజిస్టులు ఉన్నారు. గుంటూరు నగరంలోనే 90 మంది గైనకాలజిస్టులు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రతినెలా ఒక్కో వైద్యుడి వద్దకు సుమారు 30 నుంచి 40 మంది సంతాన లేమితో చికిత్స కోసం వస్తున్నట్లు గైనకాలజీ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ తెలిపారు. గుంటూరు జీజీహెచ్‌లో సంతాన లేమితో బాధపడుతున్నవారికి ఉచితంగా ప్రత్యేక వైద్యసేవలందిస్తున్నారు. గుంటూరు నగరంలో సంతానలేమి సమస్యతో బాధపడుతున్నవారికి ప్రత్యేకంగా వైద్య సేవలు అందించే ఆసుపత్రులు పది ఉన్నాయి.

గణనీయంగా తగ్గిన మాతృ మరణాలు...

గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్య సౌకర్యాలు ముఖ్యంగా గర్భిణులకు సరైన సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో అనేకమంది మాతృమూర్తులు కాన్పు సమయంలో కన్నుమూసేవారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఆరోగ్య కేంద్రాల్లో నాడు –నేడు పనుల్లో భాగంగా అనేక మార్పులు తీసుకొచ్చి వైద్య సౌకర్యాలు కల్పించింది. ముఖ్యంగా గర్భిణులు సుఖ ప్రసవమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గైనకాలజిస్టులను నియమించి ప్రతి వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రంలోనే గైనకాలజిస్టుల సేవలను గర్భిణులు వినియోగించుకునేలా చేసింది. అంతేకాకుండా అల్ట్రాసౌండ్ వైద్య పరికరాలను సైతం ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాలకు అందజేయడంతో స్కానింగ్‌కు గర్భిణులు ఎక్కడకు వెళ్లే పనిలేకుండా చికిత్స పొందుతున్న వైద్యుల వద్దే గర్భంలో ఉన్న శిశువు ఆరోగ్యపరిస్థితి తెలుసుకునే అవకాశం కల్పించింది. పలు రకాల వ్యాధినిర్ధారణ పరీక్షలు, మందులు అన్ని కూడా ఉచితంగా ఆరోగ్యకేంద్రాల్లో ప్రభుత్వం అందుబాటులో ఉంచింది. హైరిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాకింగ్, బర్త్ ప్లాన్, ఎర్లీమ్యాపింగ్ చర్యలతో మాతృమరణాల సంఖ్య చాలా తగ్గుముఖం పట్టింది.



జిల్లాలో మాతృ మరణాలు	
2014-15లో	66 మంది
2015 -16	62 మంది
2016-17	57 మంది
2017 -18	87 మంది
2018-19	60 మంది
2019-20	14 మంది
2020-21	19 మంది
2021-22	18 మంది
2022-23	11 మంది


ఆరోగ్య కేంద్రాల్లోనే గైనకాలజీ సేవలు



రాష్ట్రప్రభుత్వం వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం బలోపేతానికి చర్యలు తీసుకుంది. తద్వారా మాతృమరణాలు జిల్లాలో చాలా తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా గైనకాలజిస్టులను ప్రభుత్వం నియమించి స్కానింగ్ మిషన్లు, రేడియాలజిస్టులను కూడా నియమించడంతో ఆరోగ్య కేంద్రాల్లోనే గర్భిణులకు అన్నిరకాల వైద్య సేవలు సత్వరమే లభిస్తున్నాయి.

– డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు, డీఎంహెచ్ఓ

అత్యాధునిక వైద్య పద్ధతులు...



సంతానం కోసం చింతించే వారికి నేడు అత్యాధునిక వైద్య పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్(ఐవీఎఫ్) విధానంలో భార్య అండాన్ని, భర్త శుక్రకణాల్ని ఇంక్యుబేటర్‌లో పెట్టి మూడు నుంచి ఐదు రోజుల్లో పిండం తయారయ్యాక ఇంజెక్షన్ రూపంలో భార్య గర్భంలోకి ఎక్కిస్తారు. భర్త శుక్రకణాల సంఖ్య తక్కువగా ఉంటే ఇక్సీ విధా నం ద్వారా, సంఖ్య జీరో అయితే టీసా పద్ధతి ద్వారా వీర్యకణాలు తీసి ఫలదీకరణం చెందించి పిండాన్ని తయారు చేసి గర్భంలో ప్రవేశపెడతారు. ఐయూఐ విధానంలో భర్త శుక్రకణాలు తీసి ఇంజెక్షన్ రూపంలో భార్య గర్భంలో ప్రవేశపెడతారు.

– డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, ఐవీఎఫ్ స్పెషాలిటీ వైద్య నిపుణుడు, గుంటూరు

'మెప్మా' వ్యవహారంపై కలెక్టర్ సీరియస్

నెహ్రూనగర్: ఫేక్ డ్వాక్రా గ్రూపుల పేరుతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కోటి రూపాయలకు పైగా రుణం తీసుకుని మోసం చేసిన విషయంపై జిల్లా అధికార యంత్రాంగం సీరియస్ అయింది. మెప్మాలో జరుగుతున్న మోసాలపై వరుస కథనాలతో 'సాక్షి' వెలుగులోకి తీసుకొచ్చింది. జిల్లా కేంద్రమైన గుంటూరు నగరంలో ఇలాంటి సంఘటన జరగడంపై జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రధాన పాత్ర పోషించిన దీపను మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి సస్పెండ్ చేయడంతో పాటు ఆమెకు సహకరించిన ముగ్గురు ఆర్పీలను విధుల నుంచి గురువారం తొలగించిన విషయం తెలిసిందే. శనివారం 'వాటాల మధ్య గలాట' అనే శీర్షికన మరో కథనం ప్రచురితమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మెప్మా కార్యాలయంలో విధులు నిర్వహించే సీహెచ్ చెంచురాణి(అకౌంట్స్ ఆఫీసర్), ఎం.రాజశేఖర్ (సీనియర్ అసిస్టెంట్), టి.కీర్తి(ఐబీ)లపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి తగిన నివేదికలను తనతో పాటు, మెప్మా ఎండీకి అందజేయాలని ఆదేశించారు.

భయాందోళనలో మెప్మా సిబ్బంది!

బ్యాంకు మేనేజర్‌ను మోసం చేసి కోటి రూపాయలకుపైగా రుణం తీసుకున్న విషయంపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో మెప్మా సిబ్బందిలో భయాందోళన మొదలైంది. ఎక్కడ ఎలాంటి విషయాలు బయటపడి తమ ఉద్యోగాలకు ఎసరు వస్తుందో అని తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు సమాచారం.

బదిలీలు లేకపోవడంతో ఇష్టారాజ్యం..

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఐదుగురు సీఎంఎంలు, 19 సీఓలు దీర్ఘకాలికంగా ఒక చోట పనిచేస్తుండటంతో తమను ఎవరూ కదిలిస్తారులే ధీమాతో ఇష్టారాజ్యంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. తెలిసి బయటకు వచ్చిన విషయం ఇది ఒక్కటేనని, తెలియకుండా చాలా విషయాలు ఉన్నాయని కార్యాలయ సిబ్బంది గుసగుసలాడుతున్నారు. గత ప్రభుత్వంలో కూడా పసుపు –కుంకుమ డబ్బులను ఫేక్ అకౌంట్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేయించి రూ.కోట్లు దండుకున్నట్లు వినికిడి. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు సీఎంఎంలు, సీఓలు, ఆర్పీలు కప్పిపెట్టారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మెప్మా లక్ష్యాన్ని కొందరు సిబ్బంది తమ స్వార్థానికి ఇలా నీరు గార్చడంపై తీవ్రస్థాయిలో దుమారం రేగుతుంది. ఉన్నతాధికారులు స్పందించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లావ్యాప్తంగా 4,651 కేసులు పరిష్కారం

గుంటూరు లీగల్: న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో కడపటి సమాచారం అందేసరికి 4,651 కేసులు పరిష్కరించినట్లు డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.చంద్రమౌళీశ్వరి తెలిపారు. 335 సివిల్ కేసులు, 4203 క్రిమినల్ కేసులు, 113 ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరించినట్లు వివరించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి. పార్థసారథి ప్రారంభించారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సహకరించిన న్యాయాధికారులకు, న్యాయస్థాన సిబ్బందికి, న్యాయవాదులకు, పోలీసు సిబ్బందికి, ప్రభుత్వ సంస్థలకు డీఎల్ఎస్ఏ తరఫున కార్యదర్శి చంద్రమౌళీశ్వరి ధన్యవాదాలు తెలియజేశారు.



లోక్ అదాలత్‌ను పర్యవేక్షిస్తున్న పీడీజే పార్థసారథి

కృష్ణానదిలో బాలుడి అనుమానాస్పద మృతి

- మోకాలు లోతు నీటిలో ఎలా మునిగి చనిపోతాడు?
- స్నేహితులే కొట్టి చంపారని తల్లిదండ్రుల ఆరోపణ



తాడేపల్లిరూరల్ : కృష్ణానది కనకదుర్గ వారధి దిగువ ప్రాంతంలో ఓ బాలుడు అనుమానాస్పద స్థితిలో మోకాళ్ల లోతు నీళ్లలో మృతి చెందాడు. సదరు బాలుడి స్నేహితుల మధ్య తలెత్తిన వివాదం వల్లే చంపివేసి ఉంటారని తల్లిదండ్రులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి ఆర్లగడ్డ ప్రవీణ్, బంధువుల కథనం ప్రకారం ఈనెల 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటల సమయంలో తమ కుమారుడైన యశ్వంత్ (సన్నీ) (12)ను వారి స్నేహితులైన నీరజ్, వంశీ, అనిల్, మహేష్, అఖిల్ (లక్కీ) ఐదుగురు కలసి తమ కుమారుడిని బలవంతంగా బయటకు తీసుకువెళ్లారని వివరించారు. సాయంత్రమైనా అబ్బాయి ఇంటికి రాకపోవడంతో భార్య ప్రతిమ తమ కుమారుడి స్నేహితుడు మురళిని పదేపదే అడగ్గా మొదట ఎగ్జిబిషన్‌కు వెళ్లామని, మీ అబ్బాయి మాతోరాలేదని చెప్పాడన్నారు. తిరిగి శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో మహేష్‌ను గట్టిగా ప్రశ్నిస్తే కృష్ణానదిలో చనిపోయాడని చెప్పాడని, ఇక్కడకు వచ్చిన తరువాత పండు, అఖిల్ నీళ్లలోకి తోసి వేశారేమోని చెబుతున్నాడని వివరించారు. మహేష్ తమ కుమారుడు వేసుకున్న షాట్, చెప్పులు పూడ్చిపెట్టిన ప్రాంతం చూపించగా అక్కడ తవ్వితే అవి కనిపించాయని, ఖచ్చితంగా తమ కుమారుడిని ఈ ఐదుగురే చంపి ఉంటారని ఆరోపిస్తున్నారు. ఐదు రోజుల క్రితం వాటర్ ట్యాంక్ వద్దకు తీసుకువెళ్లి సన్నీని చితకబాదారని వీరి మధ్య అంతకు ముందే గొడవ ఉన్నట్లు తెలియవచ్చిందని వారు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ప్రమాదవశాత్తు చనిపోయాడని, భయపడి చెప్పులు నిక్కరు దాచిపెట్టారని మిగతా పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. జరిగిన ఈ సంఘటనపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హెచ్‌ఆర్‌పీసీఐ ఉమెన్ అండ్ చైల్డ్ చైర్‌పర్సన్‌గా ప్రసన్న రాధిక

గుంటూరు రూరల్: హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (హెచ్‌ఆర్‌పీసీఐ) ఉమెన్ అండ్ చైల్డ్ నేషనల్ చైర్‌పర్సన్‌గా గుంటూరు రూరల్ మండలం పలకలూరుకి చెందిన వాసిరెడ్డి ప్రసన్న రాధిక నియమితులయ్యారు. నేషనల్ చైర్మన్ తాళ్లూరి ప్రసన్నకుమార్ ఈ నెల 9న నియామక పత్రాల్ని అందించినట్లు ఆమె చెప్పారు. పలకలూరు రోడ్డులోని ఒక ప్రైవేటు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

పవిత్ర హజ్ యాత్రకు ప్రభుత్వం పూర్తి సహకారం

ఎమ్మెల్సీ అప్పిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

పట్నంబజారు: సమాజానికి మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని అల్లాను కోరుతూ ప్రత్యేకంగా ప్రార్థించాలని హజ్ యాత్రికుల్ని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి కోరారు. గుంటూరు టూ టౌన్ ఉలేమా సొసైటీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీఖానా కమిటీ ఆధ్వర్యంలో శనివారం హజ్ -2023 యాత్రికుల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ అల్లా ఆశీర్వాద బలంతో పరమ పవిత్రమైన హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని రావాలని ఆకాంక్షించారు. పవిత్ర హజ్ - 2023 యాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందన్నారు. ముస్లిం పక్షపాతి అయిన సీఎం వై.ఎస్. జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి హజ్ యాత్రికులకు అసౌకర్యాలు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టిందని చెప్పారు. హజ్ యాత్ర ప్రయాణ చార్జీలో తేడా ఉన్న రూ. 80వేలను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ పరమ పవిత్రమైన హజ్ యాత్రకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహాయ, సహకారాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ముస్లింలంతా రానున్న ఎన్నికల్లో వై.ఎస్.జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటీ చైర్మన్ బద్వేల్ షేక్ గౌసుల్ అజమ్ మాట్లాడుతూ గతంలో హజ్ యాత్రికుల సౌకర్యార్థం 150 మందికి ఒక వలంటీర్ వెళ్లేవారని, ఈసారి 300 మందికి ఒక వలంటీరును మాత్రమే కేంద్ర ప్రభుత్వం నియమించిందన్నారు. ఈ విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి ఈసారి హజ్ కమిటీ చైర్మన్‌తో పాటు తొమ్మిది మంది బృందాన్ని స్వయంగా రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులతో హజ్ యాత్రకు పంపేందుకు అంగీకరించారని తెలిపారు.

రైతుల ముసుగులో టీడీపీ నాయకుల హల్‌చల్

- స్మృతివనం పాదయాత్ర పేరుతో..
- 144 సెక్షన్ అమలులో ఉండటంతో అడ్డుకున్న పోలీసులు



తుళ్లూరులో పహారా కాస్తున్న పోలీసులు

తాడికొండ: అంబేడ్కర్ స్మృతివనం పాదయాత్ర పేరుతో గుంటూరు జిల్లా తుళ్లూరులో టీడీపీ ముసుగులో ఉన్న టీడీపీ నాయకులు హల్‌చల్ చేశారు. మాజీ న్యాయమూర్తి జడా శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో తుళ్లూరు అమరావతి రైతుల దీక్షా శిబిరం నుంచి శాఖమూరులోని అంబేడ్కర్ స్మృతి వనం వరకు శనివారం ఉదయం పాదయాత్ర చేస్తామని ప్రకటించారు. రాజధాని ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో సభలు, ర్యాలీలకు అనుమతులు లేవని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అరకొరగా ఉన్న టీడీపీ నాయకులు స్మృతివనం పాదయాత్రకు వెళతామంటూ కొద్దిసేపు హడావిడి చేసి సర్దుకున్నారు.

ఇరువురు విద్యాశాఖ ఉద్యోగుల సస్పెన్షన్

గుంటూరు ఎంఈవో, పల్నాడు డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్లపై వేటు

గుంటూరు ఎడ్యుకేషన్: ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గుంటూరు ఎంఈవో అబ్దుల్ ఖుద్దూస్‌ను సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్య ఆర్జేడీ వీఎస్ సుబ్బారావు శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. పిడుగురాళ్లలోని ఎంపీపీ స్కూల్లో ఎస్టీగా పనిచేస్తున్న డి. నాగరాజకుమారిని గతంలో గుంటూరు డీఈవో కార్యాలయంలో సహాయ ప్రోగ్రామింగ్ అధికారి (ఏపీవో)గా డిప్యూటేషన్‌పై నియమించారు. అయితే ప్రభుత్వం డిప్యూటేషన్లను రద్దు చేసిన తరువాత సదరు ఉపాధ్యాయినిని మాతృ పాఠశాలకు పంపాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా గుంటూరు రూరల్ గోరంట్ల, అన్నపూర్ణనగర్‌లోని ఎంపీపీ స్కూల్లో పోస్టింగ్ ఇచ్చారు. సదరు ఉపాధ్యాయిని నియామకం నిబంధనలకు విరుద్ధంగా జరిగిన విషయాన్ని గుర్తించిన ఉన్నతాధికారులు విచారణ జరపాల్సిందిగా ఆర్జేడీ సుబ్బారావుకు సూచించడంతో ఆయన డీఈవో పి.శైలజను విచారణాధికారిగా నియమించారు. దీనిపై ఎంఈవో ఖుద్దూస్ నుంచి వివరణ తీసుకున్నారు. కాగా డీఈవో శైలజ సమర్పించిన నివేదిక ఆధారంగా ఎంఈవో ఖుద్దూస్‌తో పాటు ఇదే సంఘటనకు సంబంధించి గతంలో ఉమ్మడి గుంటూరు డీఈవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసి, ప్రస్తుతం పల్నాడు డీఈవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న పి. నరసింహారావును సైతం బాధ్యుడిని చేస్తూ సస్పెండ్ చేశారు.

మరొకరిపై పీడీ చట్టం

- 28 ఏళ్లకే గంజాయి, ఇతరత్రా ఎనిమిది కేసులు
- మరికొందరిపై ప్రత్యేక నిఘా

నగరంపాలెం: గంజాయి, మహిళలపై అత్యాచారాలు, మరణాయుధాలతో వంటి కేసుల్లో నిందితుడిపై పీడీ చట్టం ప్రయోగించి, జైలుకి తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ (పీఎస్) పరిధిలోని దామోదరం సంజీవయ్యనగర్ ఆరో వీధికి చెందిన మైలా శివవెంకటకిషోర్ అలియాస్ కుక్కల శివపై గుంటూరు నగరంలోని పీఎస్‌ల పరిధిలో ఎనిమిది కేసులు నమోదై ఉన్నాయి. గంజాయి విక్రయాలు, మరణాయుధాలతో సంచరిస్తూ భౌతిక దాడులు చేయడం, మహిళలపై అత్యాచారాలు వంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడేవాడు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవాడు. దీంతో అలవాటుపడిన నేరస్తుడిగా నిర్ధారించారు.కేసుల్లో నిందితుడిగా ఉంటూ, ప్రభుత్వ/పోలీస్ శాఖ ఆదేశాలను విస్మరించాడు. పలుమారు కౌన్సెలింగ్‌లు నిర్వహించినా, అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో పీడీ చట్టం నమోదు చేయాల్సి వచ్చిందని జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీడీ చట్టం నమోదుతో అతన్ని రాజమండ్రి సెంట్రల్ జైలుకి తరలించినట్లు చెప్పారు. జిల్లాలో చట్టా వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు/ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే మరికొందరిపై ప్రత్యేక నిఘా ఉందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జీవించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

COACHING

■ చెస్, హిందీ & డ్రాయింగ్ కోచింగ్ సెంటర్ క్లాసులు జరుగుచున్నవి. బుద్ధా చెస్ అండ్ హిందీ ట్యూషన్ సెంటర్, విద్యానగర్, 2/1, గుంటూరు. 9177748802, 7989864524

FREE HR TRAINING

■ PRAISE THE LORD: పేద అమ్మాయిలకు HYD కూకట్‌పల్లిలో ఫ్రీ-వసతితో HR+ మీడియా+, డిజి॥ మా॥+అకౌంట్స్+కం॥120 డేస్ ట్రైనింగ్, తర్వాత వర్క్‌ఫ్రమ్‌హోమ్ ఆదాయం, డిగ్రీ, స్మార్ట్ ఫోన్ మస్ట్ 9032944447

REAL ESTATE

■ గుంటూరు నగరంలో రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్ ద్వారా మంచి ఆదాయం సంపాదించే సువర్ణావకాశం. ✆8222987456

■ విజయవాడ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళు స్థలములు పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ. 8281494079

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్యాణ తరువు, లాం, చలపతి, సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ॥ 9492770739

■ కుంచనపల్లి అపర్ణా కన్‌స్ట్రక్షన్స్ ఎదురు రోడ్డులో అపార్టుమెంట్స్ మరియు విల్లాలకు దగ్గరలో వెంటనే ఇళ్ళు మరియు అపార్టుమెంట్స్ కట్టుకొనుటకు అనువైన స్థలములు కలవు. ✆ 85230 13015, 90526 75370

AGRI LAND FOR SALE

■ బాపట్లజిల్లా, కొల్లిపాడు (మం.), దైవాలరావూరు గ్రామంలోని యక6-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 97047 96098, 99088 62323.

FLAT FOR SALE

■ తెనాలి రైల్వేస్టేషన్ అతి సమీపంలో 3BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9290088511

■ గుంటూరు సాయిబాబా రోడ్, వాస్సె టవర్స్ దగ్గర శ్రీ విష్ణు అపార్ట్‌మెంట్‌లో 2,400చ.అ.ల 3BHK ఫుల్ ఫర్నిష్డ్ ఫ్లాట్స్(తలుపులు, కిటికీలు మొత్తం టేక్ వుడ్ పాలిష్, ఏ.సి, గీజర్, చిమ్నీ, ఆక్వాగార్డ్, ఫ్యాన్స్, ప్రొఫైల్ లైట్స్ మొదలగు సదుపాయాలతో మొత్తం 5ఫ్లోర్లు, ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ మాత్రమే) అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9848446754, 9848333996.

■ Ready to occupation full finished 2BHK Flat's Green Park apartment, Nallapadu, 1230Sq.ft All are East Facing RERA, SBI Approved. 8688536124

■ రెడీ టు అమ్మకు : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft).E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్ 9885043899

■ తెనాలి సాలిపేట టెలిఫోన్ exchange ప్రక్క రోడ్డులో ఫ్లోర్‌కి ఒకటి చొప్పున ఇండివిడ్యువల్ 3 BHK తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ (1529 S.ft) మరియు Swaraj థియేటర్ వెనుక జోగయ్య వీధిలో proposed ఈస్ట్ ఫేస్ ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3 BHK (1841) ఫ్లాట్స్ అమ్మకం ✆ 90525 55999, 92485 31132

■ తెనాలి కొత్తపేట T.B. Road కి దగ్గరలో వుడెన్ కప్ బోర్డులు షోకేసులతో 2BHK అపార్ట్‌మెంట్ అమ్మకానికి కలదు. సంప్రదించండి. ఫోన్ : 9502612801

HOUSE FOR SALE

■ గుంటూరులోని గౌతమి నగర్ 1వలైను నందు 452గజాలలోని 3స్టేర్ బిల్డింగ్ 24గం॥లు వాటర్ అన్ని సౌకర్యములతో ఇల్లు అమ్మకమునకు కలదు. మ॥ 12గం॥ తరువాత సంప్ర॥ 9490055584

■ బాపట్ల రామకృష్ణాపురం మెయిన్ రోడ్డుపై 176 చ.గజాల్లో 16 గదులు 4 పోర్షన్లు గల 25,000/- అద్దెలు వచ్చు 2 అంతస్తుల తూర్పు ఫేస్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 94924 33953

■ గుంటూరు, కోబాల్టుపేట, 1వ లైను నందు తూర్పు/దక్షిణం ఫేసింగ్ గల 300 Sq.yrds లో నిర్మించిన ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 96422 12075, 63028 97116

■ మంగళగిరి పట్టణం, రాజీవ్ సెంటర్, కోస్టల్ బ్యాంకు ఎదురు, తెనాలి రోడ్డు, 3 సెంట్లు స్థలం నందు 144 గజాలు (G+1) పడమర ఫేస్ డాబా ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర ✆ 94415 20686

LAND FOR SALE

■ పల్నాడు జిల్లా, గురజాల మండలం, క్రొత్త అంబాపురం గ్రామములో గల గుంటూరు రోడ్డులో ఉన్న 2-20సెంట్ల భూమి అమ్మబడును. సంప్ర॥ 8394101852

■ అమరావతి-క్రోసూరు మెయిన్‌రోడ్డు ప్రక్కనే ముసుకోడు దగ్గర 1-55 సెంట్ల మెట్టభూమి, బావి,బోరు, కరెంటు ఉన్న భూమి అమ్మబడును. 1ఎ॥ 45 లక్షలు✆9391373874, 9948284105

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిళ్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడను, పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. 9703290782, 9700442419

PLOT FOR SALE

■ గుంటూరు సమీప వెంగళాయపాలెం మెయిన్ రోడ్డుకు అర కిలోమీటర్ దూరంలో అభినందన శ్రీ శైలం కాలనీ రోడ్‌కి 504చ॥గ॥ స్థలం అమ్మబడును. 9052365959

■ గుంటూరు మారుతీనగర్ 2వలైను 232 చ॥గ॥ (40x52.5) గజం 22వేలు. మంచి నీటి గ్రౌండ్ వాటర్ గల తూర్పు ఫేస్ ఖాళీ స్థలం అమ్మకం. 9866706255, 9030998998

■ గుంటూరు చుట్టుగుంట కోదండ రామయ్యనగర్ 3వ లైను, దక్షిణం ఫేసింగ్ 250 చ॥గ॥ (45x50) స్థలము అమ్మకమునకు కలదు. తక్షణమే ఇల్లు కట్టుకునే విధంగా ఉన్నది. 9494600279

■ గుంటూరు చుట్టుగుంట నుండి హైవే వైపు వెళ్ళు 80" అడుగుల VIP మెయిన్‌రోడ్డు BOSEMIU ఎదురు తక్షణమే ఇంటి నిర్మాణమునకు అనువైన 171 చ॥గ॥ (56.90x27.06) ఉత్తరం ఫేసింగ్ స్థలము అమ్మకమునకు కలదు. 9849590024

■ సత్తెనపల్లి, శాలివాహననగర్, పద్మశాలి, ఇరుకుపాలెం డొంకరోడ్ నందు గల 114.88 చ॥గ॥ల నివాస ఖాళీ స్థలం SBI ఈ వేలం ద్వారా అమ్మకమునకు కలదు. ఫోన్: 7396221503

■ గుంటూరు, బ్రాడీపేట 4/21 లైన్‌లో 300 గజాలు పడమర ఫేసింగ్ గల స్థలం మరియు పుల్లడిగుంటలో ఎ 5.86 సెంట్లు గల స్థలం అమ్మకం కలదు. 9440261016

■ గ్రీన్ గోల్డ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారి నూతన వెంచర్ నందు అతి తక్కువ ధరకే ఓపెన్ ప్లాట్స్ కలవు. ప్రారంభ ధర చ॥గ॥ 2999, వెంచర్ నందు 30 అ॥రోడ్లు కలవు✆9393097999, 6300801289

■ PLOT FOR SALE చ॥గ॥ 364.25 చినపరిమి గ్రామ పంచాయితీ, తెనాలి వెంటనే సంప్రదించగలరు. 7799915555 / 7842205403

TOLET

■ అడ్డంకి టౌన్ శాకానిపాలెం మండపం వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ నందు 5షాపులు మరియు ఒక ఇంటు అద్దెకు ఇవ్వబడును. ఆసక్తిగల వారు సంప్ర॥ 9000817333, 9848749979

■ గుంటూరు సిద్దార్థ నగర్ ఆర్చిలైను డూప్లెక్స్ హౌస్ కార్పొరేట్ ఆఫీసులకు లేక పెద్దకుటుంబాలకు అన్ని వసతులతో అద్దెకు కలదు. వివరాలకు. 9000562562

■ Commercial Floor (First Floor) North East 1800 / 900 SFT 14/1 arundelpet , Guntur , Contact: 9182092534

TOLET COMMERCIAL

■ Tolet Shops / Food Court / Hotel / Banks / Office / Ground Floor East Facing, North East (with full interiors) Rent 18000/- Arundelpet, 13/2, Guntur. 8464010865

■ గుంటూరు సిటీలోని కొరిటిపాడు కోళ్ళఫారం సెంటర్‌లో అన్ని వసతులతో కూడిన కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. 9441128358, 9441411011

SERVICES

■ కేవలం నెలకు 329/- రూ॥ లకే BSNL ఫైబర్ నెట్ కనెక్షన్ తెనాలి వారికి సంప్ర॥ 9290088511

ఆయుర్వేదం

■ ఊబకాయం, అయాసంకు, మూత్రపిండాలు పనిచేయక డయాలసిస్ చేయించువారు డయాలసిస్ లేకుండా రక్తంలో క్రియాటిన్ శాతం తగ్గడానికి మనం రోజు తినే మూలికలతో శాశ్వత నివారణ. 9848415615

ASTROLOGY

■ శ్రీ అగస్త్య మహర్షి శివ నాడి జ్యోతిషాలయము. మీ బొటనవేలిముద్ర ద్వారా మీ భవిష్యత్తు ప్రస్తుతం నుండి జీవితం చివరి వరకు చెప్పబడును.డొంకరోడ్డు,గుంటూరు✆7389470982

BUSINESS OFFER

■ ట్రేడింగ్ ద్వారా నెలకు లక్ష రూపాయలు సంపాదించుకొనే అద్భుత అవకాశం. Ph: 7013168624

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్ 9310515624, 8800496710

■ Ladies Waste Hair Export చేసేందుకు అవకాశం కలదు. ఆంధ్ర తెలంగాణ నుంచి డైరెక్ట్‌గా ఇంటర్నేషనల్ Buyersతో బిజినెస్ మీటింగ్ హైదరాబాద్‌లో జరుగును. Cell: 6302675236

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్ 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహరమహల్ ఎదురుగా LVRక్లబ్‌ప్రక్కన,GNT.9866222717,9848183887

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్ 8978672824, 9848131213

WANTED

■ డ్యూటీ డాక్టర్స్, నర్సులు(ANM, GNM) కావలెను. గుంటూరు కొత్తపేటలోని యశ్రాస్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు డ్యూటీ డాక్టర్స్ నర్సులు కావలెను. 9398281363, 9618955448

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు మేనేజర్‌గా పనిచేయుటకు కావలెను. లోకల్ వారికి మాత్రమే జీతం: 12,000/- సంప్ర: 7794946666

■ గుంటూరు అరండల్‌పేటలోని మా ఆఫీసు నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. నో టార్గెట్స్ టైమ్: 9am-2.30pm. జీతం: 6-10వేలు, అ: 7th-ఎనీ డిగ్రీ. 8142913315

■ నరసరావుపేటలోని DR కన్సల్టెన్స్ నందు పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన లేడీ రిసెప్షనిస్టులు నర్సరావుపేట, హైదరాబాద్ బ్రాంచిల నందు కావలెను. 9603451674, 9866578127

■ అమరావతిరోడ్ నగరాలు, సంబూరులోని భారత్ పెట్రోలు బంక్ నందు పనిచేయుటకు పంప్ గర్ల్స్ & మేనేజర్, Air Boys కావలెను. జీ: 13,000/- 9885036524, 7306366999

■ గుంటూరులోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థ వారికి డిగ్రీ అర్హత, కంప్యూటర్ అనుభవం ఉన్న లేడీ ఆఫీస్ ఎక్జిక్-కమ్-టెలికాలర్స్ కావలెను. జీతం: రూ.12-15వేల వరకు. 9440019898

■ Wanted Teachers Upper primary school, Principal, Incharge AO and Subject Teachers from Nursery to 7th class. Cont: APPLE Play and Foundation School, 2nd Lane, Maruti Nagar, Guntur. 9848796113

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 8వేలు-10వేలు.సంప్ర॥ 8886504841

■ ప్రముఖ సామ్‌సంగ్ ఆథరైజ్డ్ మొబైల్ సర్వీస్ సెంటర్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ స్త్రీ/పు కావలెను. లక్ష్మీపురం మెయిన్ రోడ్డు టీ‌ఐల్యాండ్ పైన, గుంటూరు. శాలరీ: 10k-15k. 8977589589, 9502797577

■ తెనాలి స్లిమ్ & ఫన్ స్విమ్మింగ్ పూల్‌లో పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ మరియు పనివారు (పురుషులు) కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఉ॥ 8 గం॥-12గం॥లోపు. డైరెక్టుగా. 9553201201

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 6302029437

■ గుంటూరు ఆటోనగర్‌లోని పెట్రోలు బంక్ నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్, సూపర్‌వైజర్స్ కావలెను. P/F Time, Day & Night Duty. 7799889889, 8074546302

■ తెనాలిలోని ప్రముఖ హాస్పటల్‌లో పనిచేయుటకు మేనేజర్, స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్(మేల్) కావలెను. అనుభవం బట్టి జీతం. 08644228017, 7097444583

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌ఫారమ్ కం॥లో పనిచేయుటకు 4సం॥ టాలీలో అకౌంట్స్ అనుభవం గల అకౌంటెంట్(M/F)కావలెను. అనుభవం బట్టి జీతం. 8977244736, 9490157852

■ శ్రీ శాంతి హోమ్‌కేర్ నందు నర్సులు, ఆయాలు కేర్ టేకర్స్ కావలెను. (హైదరాబాద్, విజయవాడ, తెనాలి, రేపల్లె) 7995123705, 7893145549, 9618485329

■ శారదా హైస్కూల్ పర్చూరు నందు IIT ఫిజిక్స్, కెమిస్ట్రీ & 3rd to 5th తెలుగు, ఇంగ్లీష్ EVS బోధించుటకు అర్హత అనుభవంగల టీచర్స్ కావలెను. సెల్: 9491477266

■ వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. భార్యాభర్తలకు ఉచిత వసతి కలదు. యశ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భగత్‌సింగ్ బొమ్మ సెంటర్, కొత్తపేట, గుంటూరు. సం:9398281363, 9618955448

■ షోరూమ్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. జీతం:12000-15000/-అర్హత:10th పాస్, వయసు 18సం॥-35సం॥లోపు సంప్ర: చిన్నారిలోకం షోరూమ్, హాలీవుడ్ బాలీవుడ్ థియేటర్ దగ్గర లక్ష్మీపురం రోడ్, గుంటూరు. ఫోన్ 6300435839

■ మా ఆఫీస్‌లో కంప్యూటర్ వర్క్ చేయుటకు లేడిస్టాఫ్ కావలెను. అర్హత: 10th & ఇంటర్, జీతం: 8000/- అడ్రస్: నరసరావుపేట మల్లమ్మ సెంటర్ దగ్గర. సెల్: 9246733790

■ గుంటూరులోని YPD సంస్థయైన B.Sc నర్సింగ్ కాలేజీలో పనిచేయుటకు M.Sc, B.Sc ఫ్యాకల్టీ, PROలు, వార్డెన్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర॥ 9440884200, 9848925887

■ గుంటూరు సిటీలో ప్రముఖ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు 16-40 సం॥ లోపు స్త్రీ/పురుషులు కావలెను. ఫ్రీ ట్రైనింగ్, జీతం:12వేలు వరకు. సంప్ర॥✆9440858089

■ మా ఆఫీస్ నందు పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్ లేడీస్ కావలెను. అరండల్‌పేట, 13/1✆8884699217, 7386485962

■ ఉచితం ఎలక్ట్రీషన్, కంప్యూటర్, English (3నెలలు) నేర్పించి ఉద్యోగం చూపించబడును. ఉచిత హాస్టల్&భోజనం, Age: 18-30సం॥లోపు, Q: SSC, ITI ఆపైన ✆ 9133444985/86/88

■ Wanted GIS Engineers(Qual: B.Sc or Diploma (Mechanical or Civil) or B. Tech(Preferably Mechanical or Civil). Analysts(Qual: Any Graduation). Data Entry Operators (Qual: Intermediate and above with 30 WPM Typing Speed with basic computer knowledge). Attractive Salary Package. Interested Candidates can walk in Interview from 10.30 AM on all weekdays at Apex Solutions Ltd. Contact on 9392757696/9573309609.

■ అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్‌లో అనుభవం గల సైట్ సూపర్‌వైజర్స్, ఇంజనీర్ కావలెను. శివ కన్‌స్ట్రక్షన్, 4వలైను, లక్ష్మీపురం, గుంటూరు. 7989281127

■ గుంటూరు & తెనాలి నందు గల ప్రముఖ కళాశాలలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ & లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ & MLT బోధించుటకు ఫ్యాకల్టీ కావలెను. 9182179359, 8885999177

■ Wanted Teachers 6 to 10th all Subjects, Computer Operator, Drawing, Receptionist and PET. Sumedha High School, Guntur-4. 9440884154

■ Wanted Female B.Pharmacist, D. Pharmacist 8 hours shift and experience lady computer operator, ANM, GNM Nursing staff✆8498999939, 9030213662

■ Wanted Lady Teachers to teach III to VII all (subjects) also wanted drawing, Lady PET Teachers Cont:GKR High school, Pattabhipuram, 1st line✆8897682399

■ ఉచితంగా ఆల్బమ్ డిజైనింగ్ వర్క్ నేర్పించి ఉద్యోగం కల్పించబడును. బేసిక్ జీతం కలదు. స్త్రీలకు మాత్రమే. అ:10th,ఇంటర్, డిగ్రీ✆70933 33233

■ తెనాలిలోని ప్రముఖ దంత వైద్యశాల నందు చైర్ సైడ్ అసిస్టెంట్ మరియు వంట మనిషి కావలెను. 8.30am-3.00pm, 3.00pm-9.00pm జీతం: 7వేలు. సంప్ర॥ 08644-228103

■ Wanted Academic Incharges Teachers (KG to 8th) all Subjects for Montessori School, Guntur. ✆ 98499 83016

■ తెనాలిలోని మహీంద్ర ట్రాక్టర్ షోరూంలో (1) లేడీ టెలీకాలర్-అ:ఇంటర్/డిగ్రీ, (2) ఐష్యా డ్రైవర్, అ:ITI, కంప్యూటర్‌నాలెడ్జ్ (3)ట్రాక్టర్ ఎలక్ట్రీషియన్ 2-5సం॥ అనుభవం కలవారు. 7995568424

■ ప్రముఖ విద్యాసంస్థలలో పనిచేయుటకు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్స్ వెంటనే కావలెను. 99923 93959, 93908 12125

■ గుంటూరు, బోయపాలెం సమీపంలో ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీ సూపర్‌వైజర్, గార్డ్స్ కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం. 9848091341, 9348176356

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 9063132743

■ AS బ్యూటీ స్టూడియో పార్లర్ నందు వర్క్ చేయుటకు (అనుభవాన్ని బట్టి) లక్ష్మీపురం, గుంటూరు. 7288877771, 6303837283

■ Wanted mandal wise recovery executives on commission basis Tele callers for Guntur. Salary 9000. 9985895737, 6304535031

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ నందు చిలకలూరిపేటలో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. అ: 7th-డిగ్రీ(P/F) వ: 18-35సం॥, జీ: 12-25 వేలు, సంప్ర॥ 8074888578, 9966091134

■ అతిథిగృహాఫుడ్స్, లక్ష్మీపురం, హరిహరమహల్ గుంటూరు, సేల్స్‌గర్ల్స్, మహిళా హెల్పర్స్, వంట మనుషులు కావలెను. టైం: 7am-7pm/9am-9pm, వయస్సు 18సం॥ నుండి 30సం॥ జీతం: 10-15వేలు. సంప్ర॥ 9398971898

■ Qualified experienced and english fluent lady home tutors for CBSE Maths, Science, Telugu and Hindi Subjects for 2 girls in 7 & 9 grades. 9848134340

■ SWIGGY (స్విగ్గి)లో డెలివరీ బాయ్స్ కావలెను. P/T జాయినింగ్ బోనస్, రీజాయినింగ్ బోనస్ : 3000, శాలరీ: 18-27వేలు ✆8328232583, 8885556846

■ భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (IIHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెల్త్ ప్రొడక్ట్స్‌ను మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు సంప్ర॥ 9381273113, 8179714596

■ Nursery to Xth (CBSE) of Attractive Salaries. All Subjects Teachers of Qualification with experience. Cont: Oliva School, Nehru Nagar, Guntur. 7013703230

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రసులు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90800 44646.

■ ప్రకాశం జిల్లా, ఒంగోలులో నారాయణ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. Q: 10th - MBA. జీతం + కమీషన్, భోజనం + ఫ్రీ రూమ్‌కలదు. ✆ 63046 42825, 77807 51944

■ Wanted Teachers to Teach In English for All Subjects LKG to 10th B.Ed, TTC, Degree. Sri Srinivasa High School Eepurupalem, Chirala ✆ 90107 33537

■ స్టార్ హోంకేర్ HYDలో వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు బీబీకేర్, ఇంటి / వంట పనికి స్త్రీ/పు, లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం : 16,000/-, రూం +భోజనం ఫ్రీ. ఫోన్: 86398 28228, 89899 99981

■ హైదరాబాద్, విజయవాడలలో చిన్నపిల్లల ఇళ్ళ వద్దే ఉంటూ చూసుకొనుటకు అనుభవం గల ఆయాలు, బేబీ సిట్టర్స్ కావలెను. వసతి + భోజనం + జీతం. ✆ 78158 35561 / 91608 35559

■ Wanted Teachers Primary - Hindi, English, EVS, High School - English, Physics, Maths for Bhashyam School Chirala. Ph. ✆ 96035 44555, 95733 16677

■ సెక్యూరిటీ గార్డ్స్ గుంటూరు మరియు పరిసర ప్రాంతాలలో 12 గం॥ డ్యూటీ చేయుటకు అర్జంట్‌గా కావలెను. ✆ 94902 48039, 94903 80213

■ Ariel & Tide Company నందు పని చేయుటకు రేపల్లె, వినుకొండ, సత్తెనపల్లిలో బ్రాంచ్ మేనేజర్, గోడౌన్ సూపర్‌వైజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, డెలివరీ బాయ్స్ కావలెను. నరసరావుపేటలో బ్రాంచ్ మేనేజర్, డెలివరి బాయ్స్, మర్చండైజర్స్ కావలెను. గురజాల మరియు బాపట్లలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, డెలివరీ బాయ్స్, మర్చండైజర్స్ కావలెను ✆ 82973 12348, 95812 34544

■ Lubricants Distributor Requires young and dynamic candidates, fresh or experienced with Diploma / B.tech (Mechanical) Urgently at Vijayawada and Guntur (Town) Only. Cont : ✆ 92464 87091

■ ప్రముఖ ఎయిర్ కంప్రెసర్స్ కంపెనీ నందు పని చేయుటకు * సేల్స్ ఇంజనీర్స్ * సర్వీస్ ఇంజనీర్స్ కావలెను. వెంటనే సంప్ర : ✆ 98481 13083, 77805 26322, mail : coastguru@gmail.com

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకుకాల్‌చేయండి.95738 33520, 90596 33520.

■ శ్రీ గౌతమి జూనియర్ & డిగ్రీ కళాశాల - దర్శి నందు జువాలజీ, కెమిస్ట్రీ, కామర్స్ సబ్జెక్టులు బోధించుటకు అర్హత, అనుభవం గల M/F ఫ్యాకల్టీ కావలెను. sgeidirector@gmail.com సం॥ ✆ 98668 48371, 83339 05110

■ చీరాల BPCL పెట్రోలు బంకు నందు పనిచేయుటకు 10th అర్హతతో 5 గురు పంపుబాయ్స్ B.Com అర్హతతో ట్యాలీ తెలిసిన (2)రు సూపర్‌వైజర్స్ కావలెను. SS ఏజెన్సీ. ✆ 94419 01059

■ Wanted Trained Primary (Female) High School Teachers in all Subjects Teach I -X E.M. Lady PET also. Free Boarding lodging Cont. Paparao High School, K.Uppla Padu, Near Tanguturu, Prakasam (Dt). ✆ 99490 96381

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్: 9640528899, 9640648899

■ అర్జెంటుగా ఖాళీ స్థలాలలో వాచ్‌మెన్ మరియు సూపర్‌వైజర్ కావలెను. వయస్సు: 25-50సం॥ గుంటూరు, విజయవాడ, మార్కాపురం, ఖమ్మలపాడు, ఐదుపూరు, దడిమడుగు, కడప, సికింద్రాబాద్ ఇతర ఏరియాలకు కావలెను. సంప్ర : 9440050036, 7569783139.

FACULTY TEACHERS

■ Wanted Female Experienced Teachers and Principal for Little Millennium Pre school in Narasaraopet with good communication Skills. Qualification : Graduate or ECCE Trained. Contact - 9440167800